**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 1, 2019.**

స్పందన కార్యక్రమంలో ఆకట్టుకున్న కళాజాతాలు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును కళాజాతాల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద సమావేశపు హాలు ఆవరణలో సమాచార శాఖ చే ఏర్పాటు చేసిన కళాజాతా కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పధకాలైన అమ్మఒడి, ఆరోగ్య పరిరక్షణ, మద్యపాన నిషేధం, పింఛన్లు తదితర, బాల్య వివాహాలు, మహిళలు, చిన్నపిల్లలపై అత్యాచారాలు, బెల్ట్ షాపుల తొలగింపు, రక్తదానం, కాలానుగుణంగా ప్రబలే వ్యాధుల నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై యం.ప్రేమాన బృందం ప్రదర్శించిన బుర్రకధ , వి.రాజ్ కుమార్ బృందం ప్రదర్శించిన వీధి నాటకం కళారూపం అర్జీదారులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందగర్భంగా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో కళాజాతాలతో వీటిని ప్రచారం చేసి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ లక్ష్మిషా, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డి.ఆర్.ఓ., యం.వి.గోవిందరాజులు, సమాచార శాఖ డిడి ఎం.ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )